RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 176 పేజీలు - 08 శనివారం 23 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## అదనపు ఆదాయ వనరుల పెంపుపై
# దృష్టి పెట్టండి

- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి మిగతా2లో...

## పదేపదే కొందరికే
# రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

- మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా..?
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా..?
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా..?
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 22:** రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవి ంచడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయ పడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలా ంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై మిగతా2లో...

## కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

- సభ్యత్వ నమోదుపై నేతల చర్చ


2లో




## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'

ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్‌ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'

'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల

మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీ పేరుతో
# రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా

మిగతా2లో...

## అత్యంత వేడి నగరాలు
# భారత్‌లోనే...



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** ప్రపంచం లోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 50 నగరాలు భారత్ లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ 50 నగరాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలుగా నమోదైనట్లు వాయు నాణ్యత, వాతావరణ సూచిక (ఎక్యూఐ) తెలిపింది. దేశంలోని ఉత్తర, మధ్య మరియు తూర్పు ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు విజృంభించడంతో.. మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోయినట్లు నివేదిక తెలిపింది. ఒడిశాలోని బలాంగిర్ 45డిగ్రీల ఉష్ణోగ్రతతో అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. మిగతా2లో...

## రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల



2లో

## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో
# నిమ్స్ ఘనత

- వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. మిగతా2లో...



## సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** రాష్ట్రంలో వరి ధాన్యం, జొన్నల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో శుక్రవారం సెక్రటేరియట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సచివాలయం ఎదుట ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని పోసి కవిత తన పార్టీ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లోనే మిగతా2లో...

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

- రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన



**తొలి అక్షరం/ముంబయి,మే 22:** కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం మిగతా2లో...

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావే శంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తాని యా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

(మొదటి పేజీ తరువాయి)

ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డ్జి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమిషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

### - సభ్యత్వ నమోదుపై నేతల చర్చ

**తొలి అక్షరం/నిజామాబాద్,మే 22:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జీలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియతో పాటు, పలు అంశాలపై నేతలతో కేటీఆర్ చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, సురేందర్, బిగాల గణెళిష్‌గుప్తా , హన్మంత్ షిండే తదితరులున్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# అత్యంత వేడి నగరాలు భారత్‌లోనే...

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత 44డిగ్రీల ఉష్ణోగ్రతతో చంద్రాపూర్, ప్రయాగ్‌రాజ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్‌లలోని పలు నగరాలు నిలిచాయి. అయితే ఈ జాబితాలో సగానికి పైగా నగరాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉండటం గమనార్హం. వారణాసి, బందా, బరేలీ, అయోధ్యల్లో మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 42డిగ్రీల నుండి 43 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఎపి, తెలంగాణల్లో భీమవరం, ఆదిలాబాద్, జగిత్యాలలు ఈ జాబితాలో నిలిచాయి.వాయువ్య, మధ్య భారతదేశ వ్యాప్తంగా వారంరోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో పలు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది.

# రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 22:** 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

(మొదటి పేజీ తరువాయి)

నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం ఎండిపోతోందన్నారు. అన్నదాతలను ప్రభుత్వం అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతుల బాధలు, వారి గోస ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రభుత్వానికి తెలియాలనే నేరుగా సచివాలయం వద్దకు వచ్చి నిరసన తెలుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా.. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా కనీసం సమీక్ష నిర్వహించకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంతోపాటు, జొన్నలను కూడా తక్షణమే మద్దతు ధరతో పాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ వద్ద ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. కవితతో పాటు నిరసనలో పాల్గొన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల సమస్యలపై తమ పోరాటం ఆగదని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో రైతుల పక్షాన నిలబడతామని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.

# సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన.. ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,మే 22:** సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపో వడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహి తులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబా లను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# అర్చక తండ్రీ కుమారుల ఆత్మహత్య

**తొలి అక్షరం/జనగామ,మే 22:** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అర్చకులుగా పనిచేస్తున్న తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నారు. గణపురం మండలం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహించే వరయోరు లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారుడు పవన్‌కుమార్ ఆచార్యులు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆలయ కోనేరులో పడి మృతిచెందినట్లు చెప్పారు. లక్ష్మీనరసింహాచార్యుల భార్య శ్రీదేవి నెల క్రితం అనారోగ్యంతో చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**తొలి అక్షరం/ఏన్కూర్ మే 22:** ఏన్కూరు మండల కేంద్రంలోని ఏన్కూరు గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ కూలి పనులను అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, పనుల పరిస్థితులపై ఆరా తీశారు,విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులతో చర్చించి, ఉపాధి హామీ పనులు నిబంధనలకు అనుగుణంగా సాగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.కూలీల పనితీరును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు తాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏన్కూరు రెడ్ జోన్ పరిధిలో ఉన్నందున పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఏపీఓ సూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆనందరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సారీ ఫంక్షన్‌కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దాసరి (హాచ్) శ్రీనివాస్- స్రవంతి దంపతుల కుమార్తె తనుశ్రీ సారీ ఫంక్షన్, కుమారుడి అశ్విత్ ధోతి కట్టించు శుభకార్యానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ పాక్స్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,తాళ్లూరి నర్సింహా స్వామి,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి ఎన్ఎస్ యుఐ బోడ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి గుంటుపల్లి ప్రభాకర్ రావు బండారు పెళ్లి చెంచరావు, గట్ల వరుణ్ ఎస్.కె యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మెమోరండం

**- అందిస్తున్న ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు**



**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నా పారిశుద్ధ్య కార్మికులు (స్కావెంజర్స్) సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు,దొంతి మాధవ రెడ్డి ని కలిసి మెమోరండం అందిస్తున్న ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మరియు స్కావెంజర్స్ ఎమ్మెల్యే కి వారి సమస్యలను వివరిస్తూ వివోలతో ని సంబంధం లేకుండా నేరుగా స్కావెంజర్ల జీతాలు పాఠశాల నుండి స్కావెంజర్ల అకౌంట్లోకి వేయాలని అదేవిధంగా పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క స్కావెంజర్కు నెలసరి కనీస వేతనం 12000 అందించాలని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్స్ కు రిజిస్టర్ లో అటెండెన్స్ వేయించాలని, నెలసరి వేతనం ప్రతి నెల నెల అందించాలని దుర్భరమైన జీవితంలో కొనసాగుతున్న స్కావెంజర్లకు ఇందిరమ్మ గృహకల్పనలో ప్రాధాన్యత కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గౌరవ ఎమ్మెల్యే గారికి అందించడం జరిగింది.అనంతరం మాధవ రెడ్డి మాట్లాడుతూ స్కావెంజర్లకు ఎవరి నెలసరి జీతాలు వారికి అందే విధంగా మీ జీతాల పెంపు పై గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని పూర్తి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ లాసాని రామారావు వెండి రవి, రాళ్ల బండి నిర్మల,కన్నం అనిత సముద్రాల పాపయ్య పోలేపల్లి పద్మ చిలుకలపల్లి నీలమ్మ కాశగాని విజయ వాంకుడోత్ సునీత కోర్లపాటి పూల గూగులోత్ స్వరూప భూక్య రవి దొమ్మటి సరోజన కళ్యాణి తదితరులు పాల్గొని మెమోరాండం అందించారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్(హచ్)-స్రవంతి కుమార్తె సారి ఫంక్షన్ మరియు కుమారుడి పంచెకట్టు మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరన్న,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,నాయకులు బొల్లెబోయిన వీరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ శీలం వెంకన్న,మాజీ పట్టణ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం,మండల బిఆర్ యస్ పార్టీ సోషల్ మీడియా కోర్డినేటర్ మాతంగి రాజు,సోల్లెటి రవి,ఊళ్లేరావు ప్రభాకర్,చెరుకు వేంకటాద్రి,రేగుల అశోక్,పత్తిపాక నవీన్,తిప్పాని సుభాష్,తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ ద్వారా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థులు ఎంపిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 22:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశీరామ్ తెలిపారు.సంచాలకులు గిరిజన సంక్షేమము, హైదరాబాదు వారి ఆదేశానుసారము, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, రామంతపూర్ / బేగంపేట్ నందు 2026-2027 విద్య సంవత్సరం నకు "ఒకటవ తరగతి" ప్రవేశము కొరకు జిల్లా స్థాయి ఎంపిక కొరకు ధరకాస్తుల స్వీకరణ కొరకై గతములో ప్రాజెక్ట్ అధికారి, ITDA, ఏటూరునాగారం గారు పత్రిక ప్రకటన విడుదల చేసినారు. అట్టి పత్రిక ప్రకటనకు స్పందించి (34) మంది గిరిజన విద్యార్థిని / విద్యార్థుల నుండి ఉప సంచాలకులు (గిరిజన సంక్షేమము ) వారి కార్యాలయము ధరకాస్తులు స్వీకరించియున్నాము, అట్టి వారి నుండి (06) గురు విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయవలసి వుండగా కోయ ఉపకులమునాకు కేటాయించిన (02) సీట్లకు గాను కేవలము ఒక్కరు (బాలురు) మాత్రమే దరఖాస్తు చేసుకోనియున్నారు. బాలికలనుండి ఎవ్వరు దరఖాస్తు చేసుకోనందున (05) గురు విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసినాము, ఎంపిక కాబడిన వారిలో "నలుగురు" (04) లంబాడ ఉపకులము నుండి "ఒక్కరు" (01) కోయ ఉపకులము నుండి ఎంపిక చేస్తూ, వారి నుండి "ఇద్దరు" (02) బాలికలకు "ముగ్గురు" (03) బాలురను అవకాశము కల్పించబడినది. పైన పేర్కొనబడిన నిబందలకనుకునంగా, ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఎ, ఏటూరునాగారం తేది: 22-05-2026 రోజున సాయంత్రం 04:00 గంటలకు జిల్లా స్థాయి కమిటీ సభ్యులయిన. దేశిరం, ఉప సంచాలకులు(గిరిజన సంక్షేమము) జిల్లా విద్యాశాఖ అధికారి ముగ్గురు పానల్ గ్రేడ్ ప్రాధనోపాధ్యలు వి. సారంగపాణి, డి.కోటేస్వరి, బి.సక్రు, పాల్గొని హాజరయిన విద్యార్థులు తల్లితండ్రుల సమక్షములో లాటరీ పద్ధతి ద్వారా ఈ క్రింద పేర్కొనబడిన గిరిజన విద్యార్థులను జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపిక అయ్యారని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం తెలిపారు.1) ఆమ్గోత్ చేతన్, తండ్రి చందూలాల్, గ్రామము : దుండ తండ, ఉగ్గంపల్లి, చిన్న గుదూర్ (మం) మహబూబాబాద్2) బోడ అద్విక్, తండ్రి: రఘు, గ్రామము : లచ్చిరం తండ, కురవి (మం) మహబూబాబాద్3) భుక్య గ్యనేశ్వ రి, తండ్రి: చందూలాల్, గ్రామము : పకీరతండ,, నరసిమ్హులపేట్ (మం) మహబూబాబాద్4 సాయిశరణ్య ., తండ్రి : నరేష్, గ్రామము : బీచురాజుపల్లి, మరిపెడ (మం) మహబూబాబాద్5) తాటి హర్షవర్ధన్ తండ్రి: రాంబాబు, గ్రామము: గూడూర్ గూడూర్ (మం) మహబూబాబాద్

# మాదక ద్రవ్యాల రవాణాపై ప్రత్యేక నిఘా

## అనుమానిత ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 22:** మాదక ద్రవ్యాల రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డా.శబరీష్, జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. హోటళ్లు, లాడ్జ్‌లు, అనుమానాస్పద ప్రాంతాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.నకిలీ విత్తనాలు (రాజూబతీఅశీబం ూవవసం), నకిలీ ఎరువులు విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.రాత్రి పూట పటిష్టమైన నైట్ పట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతి పట్రోలింగ్ అధికారి తప్పనిసరిగా పాయింట్ బుక్స్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పట్రోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పెండింగ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మత సామరస్యాన్ని కాపాడే విధంగా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చెందకుండా కఠిన నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి అసత్య సమాచారాన్ని నమ్మవద్దని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని తెలిపారు. ప్రజలను సరైన మార్గంలో నడిపించే బాధ్యత పోలీసులపై ఉందని, ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు ఆదర్శంగా ఉండే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా క్రమశిక్షణ, బాధ్యతతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# రైల్వే అధికారులతో నెక్కొండ గ్రామంలోని వివిధ సమస్యలను వివరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మరియు రైల్వే ట్రాక్ 1నుండి మూడవ లైన్ పైన బ్రిడ్జి మరియు అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్నట్టువంటి సైడ్ వాల్స్ ని తొలగించి, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి అని రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజిరెడ్డి గారు, ఆర్ అండ్ ఈఈ రాజేందర్ తో కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి సమస్యల పరిష్కారానికై అధికారులను ఆదేశించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ ఉమారాణి స్థానిక తహసీల్దార్ రాజ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి సదానందం జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు మండల అధ్యక్షులు లౌడియా తిరుమల్,ఉపసర్పంచ్ సింగం శ్రావణి పట్టణ అధ్యక్షులుఈదునూరి సాయికృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్ కొనిజెటి బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి దుడిమెట్ల కొమురయ్య బొమ్మేరాబోయిన రమేష్ దొడ్డ విజయ్ తాల్లూరి నర్సింహా స్వామి చల్లా పాపి రెడ్డి సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్ ముద్రబోయిన శ్రీకాంత్,దవానబోయిన విజేందర్ లైశెట్టి వినయ్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ బూర్గు నరేష్ గుంటుపల్లి ప్రభాకర్ రావు బానోత్ శ్రీకాంత్ వివిధ గ్రామాల సర్పంచ్ లు భూక్యా జనార్ధన్ భూక్యా రమేష్ రాథోడ్ వ్యాపారాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జల్లెల పెంటయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 22:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా జల్లెల పెంటయ్య ఎన్నిక కావడం జరిగింది.ఇటీవల రామన్నపేటలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జల్లెల పెంటయ్య కొమ్మాయిగూడెం గ్రామంలో నిరుపేద గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి ఐడియాల్ కంపెనీ కార్మికుడిగా సీఐటీయు యూనియన్ కార్యదర్శిగా, 1998లో సిపిఎం పార్టీ సభ్యుడిగా సభ్యత్వం పొంది సిపిఎం రామన్నపేట, నకిరేకల్ డివిజన్ కమిటీ సభ్యుడిగా, వ్య.కా.స డివిజన్ కార్యదర్శిగా,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా,2006నుండి 2022 వరకు సిపిఎం మండల కార్యదర్శిగా పని చేయడం జరిగింది.యాదాద్రిభువనగిరి జిల్లా ఏర్పటుతో జిల్లా కమిటీ సభ్యుడిగా, చౌటుపల్ లో జరిగిన జిల్లా మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ మండల వ్యాప్తంగా అనేక కూలీ, భూమి పోరాటాలకు సారధ్య వహించి, అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కాలని ఉద్యమాలు నడపడం జరిగింది. రామన్నపేటలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాటం నిర్వహిస్తానని అన్నారు.

# మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి

**● పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు అధిక లాభాలు, సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి ● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా 6వ స్థానం ● మక్కజొన్న, వరిధాన్యం కొనుగోలు తరలింపులో రికార్డు స్థాయిలో జిల్లా ● ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన పెన్షన్ దరఖాస్తులన్నీ పరిశీలించి సిద్ధంగా ఉన్నాము ● 7540 స్వయం సహాయ బృందాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 22:** మత్తు పదార్థాలు, బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కోరారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశం ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ... ఆలపించి, ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సభా ప్రాంగణం లో రెండు పడకల గదుల నిర్మాణం, ఆయిల్ పామ్, వ్యవసాయ, పరిశ్రమలు వైద్య ఆరోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాల, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం పై చర్చ ప్రస్తుతం అలాగే నూతన పథకాలు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విధానంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన మెరుగైన పాలనను ప్రజా అభిప్రాయానికి ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సామాజిక న్యాయ ఆర్థిక సాధికారిక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరుగుతుందన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తులు డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు, రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఐదవ స్థానంలో జిల్లా ఉందని, ఇంటర్మీడియట్ , వృత్తివిద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతామని అన్నారు.స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు జిల్లా ప్రణాళిక ప్రకారం సర్వే కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఇవ్వాలని కోరారు, ఎస్ఐఆర్ మ్యాపింగ్లో వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని, ఇతర వాణిజ్య పంటలు పామ్ ఆయిల్, తప్పు దినుసులు, సేంద్రియ వ్యవసాయం, ఎరువులు, సెరికల్చర్, హార్టికల్చర్, పంటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు సాగాలన్నారు, యూరియా అధిక వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి రైతులకు నష్టం కలుగుతుందని, నానో యూరియా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు, జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని స్పెషల్ టీంలలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బానిసలు కాకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, మత్తు పదార్థాల అమ్మకం నిలువలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా స్పెషల్ టీం నిరంతరం నిఘా పెట్టడం జరిగిందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని, తద్వారా కుటుంబ పోషణ బాధ్యతలు చూసుకోవడం జరుగుతుందని అన్నారు అందుకే ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జిల్లాలో సుమారు 6వేల మంది నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఉపాధి కల్పన అధికారి దగ్గర నమోదు చేసుకున్నట్లు తెలిపారు,పదవ తరగతి పూర్తి అయిన వెంటనే వృత్తి విద్యా శిక్షణ తరగతులలో చేరి ఉపాధి పొందాలని తెలిపారు.డిఆర్డిఏ ఆధ్వర్యంలోని 562 కోట్ల 11 లక్షలు 6వేల931 మంది, మెప్మా 97 కోట్లు 33 లక్షల 48వేలు 609 సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పథకం, కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాలకు, వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ, రేషన్ కార్డు, తదితర ఆరు గ్యారెంటీలకు పథకాల అమలుతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం ( ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు) , ఇందిరమ్మ కుటుంబాలకు జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు పొడిగింపు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, పంటల వైద్యుయకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం అమలు చేస్తున్న పథకాలపై అర్హులైన లబ్ధిదారులకు అందించడానిక జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, ఏప్రిల్ 6 నుండి 11 వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళలు బాలికలు ఆరోగ్య విషయంలో అవగాహన కార్యక్రమాలు,ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ కార్యక్రమాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు మత్తు పదార్థాలను నివారణ, బాల్యవివాహాల నిర్మూలించుటకు అవగాహన కార్యక్రమాలు, మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమ వారోత్సవాలు మే 11 నుండి 16 వరకు విద్య వారోత్సవాలు, ఘనంగా నిర్వహించడం జరిగిందని,మే 18 నుండి 23 వరకు యువత క్రీడోత్సవం కొనసాగుతుందని, మే 25 నుండి 30 వరకు మహిళలందరికీ స్వయం సహాయక బృందాల సభ్యులకు పొదుపు చర్యలు తదితర అంశాలపై అవగాహన, జూన్ 1 నుండి 12 వరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో తీసుకోవలసిన చర్యలు నర్సరీలు పెంచడం, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణ విజయవంతనికి ఇప్పటికే జిల్లా అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగించి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా అన్ని పారామీటర్లలో ముందంజలో ఉందని మరింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

---

# హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్‌లో అత్యాధునిక 'రోబోటిక్ సర్జరీ',

**● "ఎంఆర్ లినాక్" సాంకేతికతతో చిన్న రంధ్రాల ద్వారానే క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలు ● ఆరోగ్యకరమైన కణాలకు హాని లేకుండా రేడియేషన్ థెరపీ ● క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు ● పర్మనెంట్ కొలోస్టమీ అవసరం లేని సరికొత్త విధానం ● హన్మకొండ ప్రెస్ మీట్‌లో యశోదా హాస్పిటల్స్ వైద్య నిపుణులు వెల్లడి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** క్యాన్సర్ చికిత్సా రంగంలో వస్తున్న సాంకేతిక ఆవిష్కరణలు రోగులకు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని యశోదా హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) నిపుణులు వెల్లడించారు. ముఖ్యంగా రోబోటిక్ సర్జరీ, "ఎంఆర్ లినాక్" రేడియేషన్ టెక్నాలజీలు క్యాన్సర్ వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. శుక్రవారం హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ రేడియేషన్ ఆంకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ఇ. రాజేష్ గౌడ్ ఈ అత్యాధునిక చికిత్సా విధానాల వివరాలను వెల్లడించారు.**8 ఎంఎం చిన్న రంధ్రాలతోనే రోబోటిక్ సర్జరీ :** గతంలో లాగా పెద్ద కోతలు లేకుండా,కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా హై-డెఫినిషన్ 3డి విజన్,మనిషి చేతి కదలికలను అనుకరించే ద్రిస్టెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ సాయంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చితత్వంతో చేయవచ్చని డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు.**మహిళల క్యాన్సర్లు :** గర్భాశయ,అండాశయ క్యాన్సర్లలో 'రాడికల్ హిస్టరెక్టమీ' వంటి సర్జరీలను సురక్షితంగా చేయవచ్చును.దీనివల్ల గతంలో 45 రోజులు ఉండాల్సిన హాస్పిటల్ స్టే,ఇప్పుడు ఖచ్చితంగా 24 గంటలకే పరిమితమైంది. **యూరాలజీ,కిడ్నీ క్యాన్సర్లు :** ప్రోస్టేట్,బ్లాడర్ క్యాన్సర్లలో నరాలు దెబ్బతినకుండా కాపాడటం ద్వారా రోగి జీవన నాణ్యత మెరుగవుతుంది. కిడ్నీ క్యాన్సర్లలో పూర్తి కిడ్నీ తీసేయకుండా కేవలం ట్యూమర్‌ను మాత్రమే తొలగించే (పార్టీల నేఫ్రెక్టోమి) సదుపాయం లభిస్తుంది.మంచి ప్రయోజనాలతో పాటు తక్కువ నొప్పి,తక్కువ రక్తనష్టం,చిన్న మచ్చలు ఏర్పడటంతో పాటు రోగులు అత్యంత వేగంగా కోలుకుని తమ పనుల్లో చేరిపోవచ్చును. **కోలోరెక్టల్ క్యాన్సర్ చికిత్సలో స్మార్ట్ సాంకేతికత** కోలోరెక్టల్ (పెద్దపేగు) క్యాన్సర్లలో కూడా ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చిందని వైద్యులు తెలిపారు.ట్యూమర్‌ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు రోగులకు పర్మనెంట్ కొలోస్టమీ (కృత్రిమ మలద్వారం) అవసరం లేకుండా చేయగలుగుతున్నామని వివరించారు.ఇందులో వాడే 'స్మార్ట్ స్టాప్లర్' టెక్నాలజీ ద్వారా పేగు చివరలను (బౌల్ ఎండ్స్) మరింత సురక్షితంగా కలపవచ్చని,దీనివల్ల లీకేజ్ ప్రమాదం తప్పుతుందని పేర్కొన్నారు.అలాగే మెరుగైన నాడుల రక్షణ వలన యూరినరీ, సెక్సువల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ కూడా బాగుంటుందని వెల్లడించారు.**రేడియేషన్ రంగంలో సరికొత్త యుగం : "ఎంఆర్ లినాక్"** వైద్య నిపుణులు డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ...రేడియేషన్ అనగానే రోగుల్లో ఉండే సైడ్ ఎఫెక్ట్స్ భయాలను దూరం చేసేందుకు దేశంలోనే తొలిసారిగా యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీలో "ఎంఆర్ లినాక్" టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.ప్రత్యేకతతో ఒకే మిషన్‌లో ఎమ్మారై స్కాన్,లీనియర్ యాక్సిలేటర్ కలిసి పనిచేస్తాయి.ప్రతిరోజు రేడియేషన్ ఇచ్చే ముందు రోగికి ఆటోమేటిక్‌గా ఎమ్మారై స్కాన్ జరిగి,ట్యూమర్ సైజు,స్థానాన్ని బట్టి మిల్లీమీటర్ స్థాయిలో ఖచ్చితత్వంతో రేడియేషన్ ఇస్తారు.సైడ్ ఎఫెక్ట్స్ లేవు,పక్కన ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి హాని జరగదు.సాధారణ రేడియేషన్‌లో వచ్చే వాంతులు, అలసట,చర్మ సమస్యలు ఇందులో ఉండవు.**తక్కువ కాలంలో చికిత్స:** ప్రొస్టేట్,బ్రెయిన్,లంగ్,ప్యాంక్రియాస్ వంటి కష్టమైన క్యాన్సర్లకు కొన్ని సందర్భాల్లో కేవలం 5 రోజుల్లోనే చికిత్స పూర్తవుతుంది.ఈ అత్యాధునిక సాంకేతికతలు క్యాన్సర్ రోగులకు ఆర్థిక,శారీరక,మానసిక ఒత్తిడిని తగ్గించి మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయని వైద్యులు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ టీమ్ లీడర్ సాయి వెంకట,డిప్యూటీ మేనేజర్ విజయ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

---

# రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి డబ్బులు పంపిన ఆధారాలు ఉన్నాయి

**● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి ● హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్ ఇనగాల వెంకట్రావు రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై అవాక్కులు,నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు.అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదని,ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు.ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యే ను ఉద్దేశపూర్వకంగా లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు.విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ,పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే,కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్,బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన,కేటీఆర్ సర్వేల్లో గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు.నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సొంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేశారు.ఎమ్మెల్యే నాయినికి ఉన్న భక్తి,నిబద్ధత ఎంత ఉందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు.మొత్తం ఆలయ వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారని,
మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు.రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి,వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన నిమ్మతోట

- నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి
- దగ్ధమైన ఒక చెట్టుకు ఇరవై ఐదు వేలు నష్ట పరిహారం ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి







**తొలి అక్షరం/రామన్నపేట మే 22:** అగ్ని ప్రమాదంలో దగ్ధమైన నిమ్మ తోట రైతును ప్రభుత్వ యంత్రాంగం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇస్కిళ్ళ గ్రామంలో నిమ్మ తోట రైతు గన్నెబోయిన విజయభాస్కర్ తన సొంత వ్యవసాయ భూమిలో సుమారుగా 90 నిమ్మ చెట్లు పెట్టి గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తుండగా ఈరోజు ఉదయం ప్రమాదవశాత్తు నిప్పు తగిలి తోటలో సుమారుగా 45 చెట్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కొంతమేరకు ఆర్పీ వేయగా మిగిలిన చెట్లు అగ్నికి హాహుతి కావడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలన చేసి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి 45 చెట్లు దగ్ధం కావడంతో రైతుకు తీవ్ర నష్టం జరుగుతుందని సుమారుగా ఆ సంవత్సరానికి ఒక చెట్టు పదివేల రూపాయల పంట వస్తుందని దీని మూలంగా రైతు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతుకు ప్రతీ చెట్టుకు 25వేలు నష్టపరిహారం అందించాలని అన్నారు. క్రాఫ్ లోన్ పూర్తి స్థాయిలో మాఫీ చేసి తిరిగి మళ్ళీ ఇవ్వాలి, ఉచితంగా చెట్ల పంపిణి చేసి పురుగు మందులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, మాజీ నీటి సంఘం చైర్మన్ మేడబోయిన శ్రీనివాస్,పల్లె సత్యం, మార్త భూపాల్ రెడ్డి, గన్నెబోయిన సింహాచలం, చిన్నబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బోర్ మోటర్ ఫిట్టింగ్ చేయించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను



**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ పరిధి మర్లబడ తండ లో కొత్త స్టార్టర్ బోర్ మోటర్ రివైండింగ్ చేయించి బోర్ మోటర్ ఫిటింగ్ చేయించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ–శ్రీను నాయక్, ఉప సర్పంచ్ మంగమ్మ రాజేందర్ మరియు తండ వాసులు మూడు జాని, శంకర్ , అజ్మీర వీరన్న, వినయ్, వెంకన్న, మైబు, బానోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 22:** శివనేని గూడెం గ్రామానికి చెందిన లిసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలులిగాదె లియాదమ్మలిమృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినదైద రవీందర్తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి శివనేనిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి బిసి యువజన సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్ రుద్రవరం గణేష్ గాది లింగస్వామి వెంకన్న శ్రీను నవీన్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# టీజిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలో విద్యోదయ విద్యార్థి ప్రభంజనం



**తొలి అక్షరం/నెక్కొండ మే 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 573 మార్కులు సాధించిన మా విద్యార్థి దారం ప్రణవ్ కుమార్. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టి జి ఆర్ జె సి ప్రవేశ పరీక్షలో 60,000 మంది విద్యార్థులు రాయగ, మా విద్యార్థి 31వ,ర్యాంకు సాధించారు. ఈ మేరకు స్థానిక విద్యోదయ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితం సాధించిన దారం ప్రణవ్ కుమార్ కు పాఠశాల యాజమాన్యం చల్లా నాగార్జున రెడ్డి, డైరెక్టర్ పారిజాతం, ఉపాధ్యాయులు షీల్డ్ అందించి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు రంజిత్, యాకూబ్, పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది?

- కూలర్లు ఎక్కడ? ● అసలే భారీ ఎండలు

తల్లడిల్లుతున్న పసి హృదయాలు!

- నిధులు ఉన్నా రోగులకు తప్పని ఇబ్బందులు
- రామన్నపేట ఏరియా

ఆసుపత్రిలో రోగుల అవస్థలు










**తొలి అక్షరం/రామన్నపేట మే 22:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా లోనే అధిక ఆదాయం వచ్చే ఆస్పత్రుల్లో ఒకటిగా పేరున్నప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో వార్డుల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడంతో పేషంట్లు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. పురుషుల వార్డులో ఫ్యాన్లు తిరగకపోవడంతో పాటు స్విచ్‌బోర్డులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయని రోగులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఫ్యాన్లు పనిచేయడం లేదని, ఎండదెబ్బతో చికిత్స కోసం ఆస్పత్రికి వస్తే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి సంబంధించిన మడిగల కిరాయిల రూపంలో ఇటీవల కాలంలో ఏప్రిల్ 16 వరకు రూ.40 లక్షలకు పైగా ఆదాయం వచ్చినప్పటికీ కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చిన నిధులను ఆస్పత్రి అభివృద్ధికి వినియోగించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఎండాకాలం ముగిసే వరకు వార్డుల్లో కూలర్లు ఏర్పాటు చేసి, దెబ్బతిన్న స్విచ్‌బోర్డులు మరమ్మతు చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారుకొసమెరుపు ఏమనగా డెలివరీ అయిన ప్రతి స్త్రీలు వారి చిన్నారి హృదయాల కోసం వారి ఇంటి నుంచి ఫ్యాన్లు కొనుక్కొచ్చి మరి ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడుకుంటున్నారు. గత సంవత్సరం గర్భిణీ స్త్రీల కోసం కూలర్లు కొన్నారు ఆ కూలర్లు ఎక్కడ వెళ్లినాయి. 40 లక్షల రూపాయలు వసూలు చేస్తే కనీసం లక్ష రూపాయల ఖర్చులతో గర్భిణీ స్త్రీల ఉన్న రూములకు ఏసీలు ఏర్పాటు చేయలేకపోయారు. ఈ పాపం ముమ్మాటికి అధికారులదే. పర్యావేక్షణ చేయని కమిటీ సభ్యులదే ప్రశ్నించని మన అందరిదీ!

# మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 22:** అనాథ మహిళా మృతదేహాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీకి శుక్రవారం అప్పగించినట్లు లైసె క్లబ్ నిర్వాహకులు తెలిపారు. సుజాత (70) హైదరాబాద్ పాతబస్తీకి చెందిన వృద్ధురాలిని గుర్తించిన మానుకోట పోలీసులు రెడ్యాల గ్రామంలోని అనాథ వృద్ధ ఆశ్రమంలో చేర్పించారు. గత ఆరేళ్లుగా ఆమె బాగోగులు ఆశ్రమంలో నిర్వాహకులు లోకేష్ చూసుకుంటున్నట్లు వారు తెలిపారు. కాగా సుజాత గురువారం రాత్రి మృతి చెందగా. విషయం లయన్స్ క్లబ్ బాధ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న, కార్యదర్శి పరకాల రవీందర్ రెడ్డిల చొరవతో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, అటానమి ఇన్చార్జి డాక్టర్ భరత్ కుమార్ లతో సమన్వయం చేసి సుజాత మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, క్లబ్ సీనియర్ సభ్యులు పమ్మి సనాతన చారి, మాలె కాళీనాథ్, ఆశ్రమ నిర్వాహకులు లోకేష్ కుమార్ తదితరుల సమక్షంలో మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వీరన్న మాట్లాడుతూ.. కన్న పిల్లలున్నా తల్లిదండ్రుల పోషణ భారం అవుతుందని భావించిన కొందరు తల్లిదండ్రులను రోడ్డున పడేసిపోవడం దారుణమన్నారు. ఈ దయనీయ స్థితిలో తల్లిదండ్రులు అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వారికి వృద్ధాశ్రమాలు అక్కున చేర్చుకుని అండగా నిలువడం అభినందనీయమన్నారు. సుజాత ఆలనాపాలనా చూసేందుకు ముందుకు వచ్చిన ఆశ్రమం నిర్వాహకులు లోకేష్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అనాటమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం: ధర్మారపు పవన్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 23:** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ డిఈడి బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం వల్ల యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా సరిగా ఇవ్వలేకపోయింది. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకపోవడం యువతతో చేసిన మోసం" అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిగా నెమ్మదించిందని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తూ ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25,000 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీద్వారా వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి అమలు చేయాలి. రిక్రూట్మెంట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. అని డిమాండ్ చేశారు. ఇంకా ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని ధర్మారపు పవన్ కుమార్ హెచ్చరించారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ప్రజా వ్యతిరేకత మరింత పెరుగుతుందని అన్నారు. యువతతో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోలేని ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది" అని ఆయన స్పష్టం చేసారు కార్యక్రమంలో నిరుద్యోగులు హరీష్, సాయి, అలేఖ్య, అనిత, సుష్మిత, అభిచరణ్, సరిత, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన రవి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత!

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే22:** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం. తొర్రూరు మండలం సోమారపుకుంట తండాకు చెందిన బానోత్ రవి నాయక్ ప్రమాదవశాత్తు మృతి చెందగా,వారి కుటుంబాన్ని తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని చెప్పారు. అనంతరం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా ₹3,000 నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. రవి నాయక్‌తో ఉన్న పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నాయకులు కన్నీటిపర్యంతమయ్యారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నాయకురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని,



ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం అందేలా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వెన్నం సోమిరెడ్డి మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎండి షేక్,బానోతు నీలమ్మ,యర్రం రాజు యాదవ్,సోమారపుకుంట తండా మహిళలు మరియు గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

## మహిళా శక్తి నినాదాలతో మార్మోగిన ఎంపీడీవో కార్యాలయం

## కవితమ్మ నాయకత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం: నియోజకవర్గ ఇంచార్జ్ సీమ రమేష్







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** తెలంగాణలో రాజకీయ మార్పుకు తెలంగాణ రక్షణ సేన పార్టీనే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సీమ రమేష్ పేర్కొన్నారు.శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ తెలంగాణలో ఉనికి మరింత బలంగా చాటుకుంటుందని పేర్కొన్నారు.మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పార్టీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీమ రమేష్...తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ మార్పుకు తెలంగాణ రక్షణ సేన నాంది పలుకుతోందని పేర్కొన్నారు.నవతరం, యువతరం ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పార్టీ అధ్యక్షురాలు కవితమ్మ నాయకత్వం పేద ప్రజలకు ఆశాకిరణమని పేర్కొంటూడ సామాజిక న్యాయం, మహిళా సాధికారత, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో తెలంగాణ రక్షణ సేన కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.గ్రామ గ్రామాన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తాండ ప్రతి ఇంటికి తెలంగాణ రక్షణ సేన ఆలోచనలను చేరుస్తాం...మహిళలను ఏకం చేసి రాబోయే రోజుల్లో కవితమ్మను ముఖ్యమంత్రి స్థానంలో చూడటమే మా లక్ష్యమని సీమ రమేష్ స్పష్టం చేశారు.జూన్ 20 వరకు ప్రతి మండలంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ఇక మహిళ కార్యకర్తలు మాట్లాడుతూడ మహిళలకు నిజమైన గౌరవం, రాజకీయ ప్రాధాన్యం తెలంగాణ రక్షణ సేన ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామస్థాయి నుంచి మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడమే పార్టీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.మహిళా శక్తిని ప్రధాన అజెండాగా తీసుకొని తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగడం భవిష్యత్ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని తెలిపారు.ఈ జెండావిష్కరణ కార్యక్రమం లో రాజేంద్ర నగర్ ఇంచార్జి విష్ణు, రంగన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, అంజన్న, చారి, ఆంజనేయులు,శంకర్ నాయక్, పవన్ కుమార్,అంగోత్ రాజు నాయక్,వినయ్, అంగోత్ సునీత, ప్రవీణ, అర్చన, అనిత, దుర్గమ్మ,ఇంద్రజ, సుమలత,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ గోదాములకు మొక్కజొన్నలు తరలింపు..



**తొలి అక్షరం/ నర్సింహులపేట, మే 22 :** నర్సింహులపేట మండలంలో ఈ యేడాది మొక్కజొన్నలను అధికంగా సాగు చేశారు. దీంతో మార్క్‌ఫైడ్ వారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. మొదట్లో కాంటాలు, లారీలు, హమాలీల కొరత ఉండడంవల్ల కాస్త ఇబ్బందిగా మారి జాప్యం జరిగింది. దీంతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగి తరలింపును వేగవంతం చేశారు.కొనుగోలు చేసినటువంటి మక్కలను ప్రైవేట్ గోదాములకు తరలిస్తున్నారు. దిగుమతి దగ్గర కాస్త ఆలస్యమైన వేగవంతంగా చేస్తున్నారు. గోదాముల దగ్గర పోలీసులు,రెవిన్యూ వివిధ శాఖల సిబ్బంది మండుటెండలో కూడా రైతులతో పాటే ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 75 వేల బస్తాలను తరలించారని ఇంకా 10వేల బస్తాల వరకు ఉంటాయని వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన తరలిస్తూ ధాన్యాన్ని కూడా వెంటనే తరలించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

# ఆటోలో మరిచిపోయిన నగదు,సర్టిఫికెట్ల బ్యాగ్ రికవరీ

● బాధితుడికి అందజేసిన ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ పోలీసులు తమ చాకచక్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,ఒక బాధితుడు ఆటోలో మరిచిపోయిన విలువైన ఒరిజినల్ సర్టిఫికెట్లు,రూ.70 వేల నగదు ఉన్న బ్యాగును కేవలం గంటల వ్యవధిలోనే సురక్షితంగా రికవరీ చేసి అప్పగించారు.పోలీసుల అందించిన వివరాల ప్రకారం...మహబూబాబాద్ జిల్లాకు చెందిన రాసాల ఉపేందర్ అనే వ్యక్తి వ్యక్తిగత పని నిమిత్తం హనుమకొండలోని లక్ష్మీ నరసింహ హాస్పిటల్ కు వచ్చాడు.హనుమకొండ బస్టాండ్ వద్ద దిగిన అతను అక్కడి నుండి ఒక ఆటో ఎక్కి హాస్పిటల్ వద్దకు చేరుకున్న తరువాత హాస్పిటల్ వద్ద దిగి లోపలికి వెళ్లే హడావుడిలో తన విలువైన బ్యాగును ఆటోలోనే మరిచిపోయాడు.కొద్దిసేపటి తర్వాత బ్యాగ్ గుర్తుకు వచ్చి బయటకు వచ్చి చూసేసరికి ఆటో అప్పటికే అక్కడి నుండి వెళ్లిపోయింది.ఆందోళనకు గురైన బాధితుడు ఉపేందర్ వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.దీనిపై హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తక్షణమే స్పందించి స్టేషన్ లోని క్రైమ్ టీం సిబ్బందిని అప్రమత్తం చేయడంతో క్రైమ్ టీమ్ సిబ్బంది మహిపాల్,అశోక్, రావుఫ్ లు రంగంలోకి దిగి,సీసీ కెమెరాల ద్వారా సదరు ఆటో ప్రయాణించిన మార్గాన్ని,ఆటో నెంబరును విజయవంతంగా ట్రాక్ చేశారు.ఆటో డ్రైవర్ ను సంప్రదించి,ఉపేందర్ ఆటోలో వదిలేసిన ఒరిజినల్ సర్టిఫికెట్లు,రూ.70,000 నగదు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు.పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ చేతుల మీదుగా బాధితుడు ఉపేందర్ తన నగదు,విద్యా అర్హత సర్టిఫికెట్ల బ్యాగును అందుకున్నాడు.తన జీవితానికి ఎంతో కీలకమైన సర్టిఫికెట్లతో పాటు నగదును తక్కువ సమయంలోనే వెతికి పట్టుకున్నందుకు ఇన్స్పెక్టర్ కు,క్రైమ్ టీం సిబ్బంది మహిపాల్,అశోక్,అశోక్,రావుఫ్ లకు ఉపేందర్ చేతులు జోడించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.తక్షణమే స్పందించి బాధితుడికి న్యాయం చేసిన క్రైమ్ టీంను నగర ప్రజలు,ఉన్నతాధికారులు అభినందించారు.

# వరి, మక్కల కొనుగోలు జాప్యాన్ని నివారించి.. యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలి

## తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 22:** ధాన్యం, మక్కల కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, యుద్ధప్రాతిపదికన పంటలను సేకరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబుల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు."రైతులు పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా సేకరించకపోవడం దారుణం. కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.గన్నీ సంచులు, హమాలీల కొరత కారణంగా కాంటాలు సకాలంలో కావడం లేదు.ఒకవేళ కాంటాలు వేసినా, ఆ ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి సరిపడా లారీలు, ట్రాక్టర్ల కొరత వేధిస్తోంది.తీరా మిల్లులకు తరలిస్తే.. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాకు 5 నుంచి 10 కేజీల వరకు మినహాయిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు.ఈ సీజన్‌లో మొక్కజొన్న సాగు అధికంగా ఉన్నప్పటికీ, వ్యవసాయ అధికారులకు సరైన అవగాహన, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. తగినన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా, చేతులు తడిపిన వారి మక్కలకే కాంటాలు వేస్తూ, మిగతా రైతులను పక్కన పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.తీవ్రమైన ఎండల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద అల్లాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రివర్గానికి చలనం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి వెంటనే స్పందించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన, వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, మంగళపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోత్ భాస్కర్ నాయక్, గంధం రాజు, నూకల నవీన్, గుండా సురేష్, కొండపల్లి శ్రీనువాస్, తాడిశెట్టి నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ డాక్ సేవక్స్ రెగ్యులరైజ్ చేయాలి

● యూనియన్ జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రామీణ తపాలా ఉద్యోగులకు న్యా యం జరిగేలా కేంద్ర ప్రభుత్వం 8వ పేస్కేల్ కమిషన్ పరిధిలో జిడిఎస్ ల ను చేర్చి రెగ్యులరైజ్ చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత 6 పే కమిషన్ లతో పాటు జిడిఎస్ ల కొరత ప్రత్యేక కమిటీ వేయడం వలన,డిపార్ట్మెంట్ ఉద్యోగా లతో పాటు న్యాయంగా రావాల్సిన జీతభత్యాలు కనీస సౌకర్యాలు లభించడం లేదని అ న్నారు. కనుక ఈసారి తప్పనిసరిగా ఎనిమిదవ పే కమిషన్ లోకి చేర్చి తమకు న్యాయం జరి గేలా నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.స్వాతంత్రం వచ్చి 8 శతాబ్దాలు కావస్తున్న 85% గ్రామీణ ప్రాంత జనాభాకు అత్యంత విలువైన సేవలు అందిస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులకు ఈరోజు వరకు కూడా మెడికల్,పెన్షన్,గ్రూప్ ఇన్సూరెన్స్,లీన్ఏన్ క్యాష్ మెంట్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు కనీస సౌకర్యాలు అందడం లేదని,కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.జిడిఎస్ లో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో 2023 డిసెంబర్లో నాలుగు రోజుల పాటు దేశవ్యాప్తంగా చేసిన సమ్మెను అపార్థం చేసుకొని ఏఐజిడిఎస్యు యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహాదేవయ్యను సర్వీస్ నుండి తొలగించారని,కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ సహోదయంతో ఆలోచించి మహాదేవయను వీధుల్లోకి తీసుకోవాలని సూచిం చారు.అదేవిధంగా అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం 13వ జాతీయ మహాస భలు తమిళనాడులోని క్రిష్ణగిరి డివిజన్లో ఈనెల 23 24 తేదీలలో జరుగుతున్నాయని, ఆ మహాసభలో జిడిఎస్ ల సంక్షేమం గురించి చర్చించి పలు తీర్మానాలు తో పాటు భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని అందుకు అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగులు హాజరై ఈ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి ప్రాథమిక విధి







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం మే 22 ను పురస్కరించుకొని హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ వరంగల్,జన విజ్ఞాన వేదిక పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక లు సంయుక్తంగా స్థానిక చర్యలు విశ్వజనీన ప్రభావం అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్,డి ఎఫ్ ఓ రమ్య లు హాజరై ప్రాంగణంలో మొక్కలు నాటారు.అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం - 22 మే, 2026 "స్థానిక చర్యలు విశ్వజనీన ప్రభావం" లో భాగంగా సేంద్రీయ ఉత్పత్తుల స్టాల్స్, పర్యావరణహిత స్టాల్స్ ను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ...మన భూమిపై ఉన్న రకరకాల మొక్కలు,జంతువులు, పక్షులు,కీటకాలు, సూక్ష్మజీవుల సమతుల్యతనే జీవవైవిధ్యం ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి జీవిస్తాయి.నేడు మానవ స్వార్థం,కాలుష్యం,అడవుల నరికివేత వల్ల ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి.జీవవైవిధ్యం దెబ్బతింటే మానవ మనుగడకే ముప్పు వస్తుంది.అందుకే దీనిని సంరక్షించుకోవడం మన తరం బాధ్యత.మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ (జీ) ప్రకారం అడవులు,సరస్సులు, నదులు,వన్యప్రాణులతో కూడిన సహజ పర్యావరణాన్ని రక్షించడం,పెంపొందించడం ప్రతి పౌరుని ప్రాథమిక విధి అని ఇది ప్రతి ఒక్కరి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి,పర్యావరణ పరిరక్షణను మన ఇళ్ల నుంచే ఒక బాధ్యతగా ప్రారంభించాలని,ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పాలి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి,భూమిని,మూగ జీవాలను కాపాడాలన్నారు.సేంద్రీయ జీవనం రసాయన ఎరువులు లేని సేంద్రీయ వ్యవసాయ సహజ ఉత్పత్తులనే ఆదరించాలని,మొక్కలు నాటుదాం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి,దానిని సంరక్షించాలన్నారు.నీటి పొదుపు సహజ వనరులైన నీటిని,చెట్లను వృథా చేయకుండా కాపాడుకోవాలని, జీవజాల రక్షణ మన చుట్టూ ఉన్న పక్షులు,కీటకాలు, వన్యప్రాణుల మనుగడకు అంతరాయం కలిగించకూడదు. "స్థానికంగా మనం చేసే చిన్న మార్పు... ప్రపంచవ్యాప్తంగా పెద్ద ప్రభావాన్ని చూపుతుందని,పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి ప్రాథమిక విధి అని యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ వరంగల్,జన విజ్ఞాన వేదిక హనుమకొండ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఎఫ్ ఓ పురుషోత్తం, డాక్టర్ అనిత రెడ్డి,పెండ్లి ఉపేందర్ రెడ్డి,శ్రావణ్ కుమార్,సంపత్ కుమార్,నరేష్, రెహమాన్,రాజ్ కుమార్,భగవాన్, విజయకుమార్, సాంబమూర్తి,స్వామి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిచ్చే గోవులకు పసుపు కుంకుమ..

- అధిక జేష్ఠ మాసం సందర్భంగా గోమాతకు వాయినాలు..
- శ్రీ వాసవి కన్యకాంబ కిట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో కార్యక్రమం..





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** గోమాతను అత్యంత పవిత్రంగా భావించే హిందూ సంప్రదాయంలో రావమ్మా.. మహాలక్ష్మి రావమ్మా ..అంటూ గోమాతను ఆహ్వానించారు. పసుపు కుంకుమలతో వాయనాలు ఇచ్చి ఆశీస్సులు అందుకున్నారు. శ్రీ వాసవి కన్యకాంబ కిట్టి మిత్ర బృందం ఆధ్వర్యంలో అధిక జేష్ఠ మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 50 మంది మహిళలు 33 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి నైవేద్యంగా అందించారు. కిట్టి మిత్రబృందం సభ్యులు సరాపు అనంతలక్ష్మి, పెంద్యాల సరస్వతి, రేచింతల పద్మ, కలువ భాగ్యలక్ష్మి, గుంత ఉమాదేవి, కుప్ప పద్మావతి, గుడిపల్లి లక్ష్మి, పలపట్ల సువర్ణ, పలపట్ల మేఘమాల, కొంచెం జ్యోతి, లష్కర్ రోహిణి, గందె శశికళ, గందే సునీత, కొత్త సంధ్య, గుడిపల్లి అరుణ, ఆకుల విజయలక్ష్మి, ఉప్పల జమున, మలి పెద్ది మాధవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే "షకీల్ భాయ్"

- ఘనంగా జర్నలిస్ట్ షకీల్ జన్మదిన వేడుకలు
- టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి, సీనియర్ రిపోర్టర్ షకీల్ అహ్మద్ జన్మదిన సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపి, డివిజన్ అధ్యక్షుడు జే రాఘవేందర్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాకేష్, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి వారణాసి జగన్, ఉర్దూ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్ రిపోర్టర్ ఇక్బాల్, రియాజ్, శ్యాం కుమార్, ఎలికట్ట ఉపసర్పంచ్ అభినవ్, కొత్తపేట ఉస్మాన్ తదితరులు షకీల్ భాయ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఐక్యత ఎంతో గొప్పదని కష్టనష్టాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని సంఘాన్ని మరింత పటిష్టవంతం చేసేందుకు పూర్తిగా కృషి చేస్తామని తెలిపారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** జూన్ 13, 14 తేదీలలో షాద్నగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ పేరుతో పేదల భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు దున్నుతున్న భూములకు హక్కులు కల్పించాలని, ఇల్లు లేని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజలపై భారాలు మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా పనిచేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, దున్నేవానికి భూమి ఇవ్వాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఆసరా, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కార్మికుల కోసం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయడానికి ఈ జిల్లా మహాసభలను షాద్నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, కాకి రమేష్, సహాయ కార్యదర్శులు కుమార్, గణేష్ పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా ప్రారంభమైన "అక్షయ డిజిటల్ స్టూడియో"

**ముఖ్యఅతిథులుగా హాజరైన అల్లం నాగేశ్వర్ రావు, చిలువేరు సమ్మయ్య గౌడ్**

**యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలని పిలుపునిచ్చిన నాయకులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 22:** కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్.ఆర్ స్కూల్ గర్ల్స్ ప్రకాష్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అక్షయ డిజిటల్ స్టూడియో" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కౌన్సిలర్ వీరేష్ కలిసి స్టూడియోను ప్రారంభించారు. పూజా కార్యక్రమాల నడుమ జరిగిన ఈ వేడుకకు స్థానిక ప్రజలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగంలో అడుగులు వేయడం సమాజానికి మంచి సంకేతమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన అక్షయ డిజిటల్ స్టూడియో భవిష్యత్తులో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే స్టూడియో యజమానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. స్థానిక ప్రజలు ఈ స్టూడియో సేవలను వినియోగించుకొని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య, తీగల వెంకటేశ్వర్లు, స్థానిక క్రిష్టియన్ పాస్టర్లు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, యువకులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కెమెరా వెనుక చిరునవ్వులు బంధించిన కరుణాకర్ కుటుంబానికి అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్..

**ఆపదలో ఆదుకున్న నాయకత్వం.. తక్షణ సాయంగా 100 కిలోల బియ్యం అందజేత**

**మంచి మనసున్న మనిషిని కోల్పోయాం" కరుణాకర్ మృతిపై సమ్మిగౌడ్ భావోద్వేగం**

**"సమ్మన్న సేవలు వెలకట్టలేనివి" ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రశంసలు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 22:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కొద్ది రోజుల క్రితం బ్రెయిన్‌లో నరాలు చిట్లి రక్తస్రావం కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, మిత్రులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. కరుణాకర్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య వెంటనే స్పందించి మృతుడి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. భార్య సుజాత, కుమారుడు షాన్, కుమార్తె రక్షితలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ"ఎన్నో కుటుంబాల మధుర జ్ఞాపకాలను తన కెమెరాలో బంధించిన కరుణాకర్ ఇక లేరన్న విషయం ఎంతో బాధాకరం. మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం సమాజానికి తీరని లోటు" అని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటం సమ్మిగౌడ్ ఫౌండేషన్ బాధ్యత అని పేర్కొన్న ఆయన, తక్షణ సహాయంగా ఒక క్వింటాల్ బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. భవిష్యత్‌లో కరుణాకర్ పిల్లల చదువులకు కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్ కన్నా, దండు శ్రీను, కేసముద్రం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ "సొంత మనుషులే పట్టించుకోని ఈ రోజుల్లో సమ్మన్న లాంటి వారు బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నిజంగా గొప్ప విషయం. సహాయం కావాలంటే వెంటనే స్పందించే మంచి మనసున్న నాయకుడు సమ్మిగౌడ్. ఆయన సేవలు ఈ సమాజంలో వెలకట్టలేనివి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దండు శ్రీను, కళ్లెం శ్రీను, జన్ను కట్టయ్య, చంటి, శరత్, భాస్కర్, శ్యామ్, అనిల్, కృష్ణ, రాజేందర్ కుమార్, అభిలాష్, సుశీల, యాకమ్మ, స్వర్ణలత, రమ, సరిత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రజా సమస్యలకు పరిష్కారం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**పదేళ్ల కాలంలో రాష్ట్రం అస్తవ్యస్తం..**

**ప్రక్షాళనలో భాగమే ప్రజా పాలన..**


**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక పై కార్యక్రమం**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎమ్మెల్యేలు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో, గ్రామాలలో సమస్యలను నిర్మూలించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అవతరించిందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, గాంధీ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రామ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. 99 రోజుల ఈ ప్రణాళికా కార్యక్రమం ఎలా సాగుతుంది అన్నదానిపై చర్చలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు మాట్లాడారు. చిత్తశుద్ధితో పనిచేసే విజయవంతంగా ఈ ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా మాట్లాడారు. **పదేళ్లలో రాష్ట్రం అధోగతి పాలు.. : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజల ముందు పెట్టి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ప్రశంసించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయినందుకు గ్రామాలు పట్టణాలలో ఉండే సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సిద్ధ శుద్ధితో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమక్షంలో, అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి పరిష్కారం వైపు వేగంగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తారని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధులలో, అధికారులలో జవాబుదారీతనం ఉంటేనే ప్రజా పాలన విజయవంతం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో వాస్తవానికి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు నిధులు అందజేయక సర్పంచులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అలాంటి సమస్యలు తీసుకురాదని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు సహకరించి ప్రజాపాలనను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. రాష్ట్రంలో వార్డులు మొదలుకొని జిల్లా కేంద్రాల వరకు ఆశించిన మార్పులు రావాలంటే ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల గోస – ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి: కప్పాటి పాండురంగా రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు పడిగాపులు కాస్తున్నా, సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించిన 50% కూడా కొనుగోలు చేయలేదని. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల పేరుతో, ఆరబెట్టిన ధాన్యంపై కూడా 'తేమ ఎక్కువ ఉంది' అని సాకు చెబుతూ క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం త్రాగునీరు, నీడ లేక రైతులు, కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అకాల వర్షాల భయంతో ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేవు. ఒకవేళ ధాన్యం విక్రయించినా, రైతు ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియని అయోమయ స్థితి నెలకొంది. దీనివల్ల తదుపరి సాగుకు పెట్టుబడి కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం సన్న రకం వరిని పండించే రైతులకు క్వింటాకు రూ. 500 అదనపు బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరగా జమ చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి, అవసరమైనంత మేర గన్నీ బ్యాగులు అందించాలి. తేమ శాతం పేరుతో రైతులను వేధించే మిల్లర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్నదాతల కష్టాలను గుర్తించి ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేసారు లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# "అందని వారికి అన్నగా... ఆపదలో ప్రాణంగా నిలిచిన సమ్మి గౌడ్ ఫౌండేషన్"




మహబూబాబాద్ మట్టిలో
కన్నీటి విలువ తెలిసిన
ఒక మనసు మొలిచింది
ఆ మనసుకి రూపమే సమ్మి గౌడ్ ఫౌండేషన్
పేదవాడి ఇంటి ముందు
ఆకలి నిశ్శబ్దంగా ఏడుస్తుంటే
తలుపు తట్టక ముందే చేరే చేయి సమ్మన్నది
వృద్ధ తల్లి వణికే చేతుల్లో
ఒంటరితనం చలిగా కురుస్తుంటే
"అమ్మా నేనున్నా.." అని
ఆమె కన్నీటి ముడతల్లో వెలుగై నిలిచే మనిషి
తండ్రి లేని బిడ్డ కళ్లలో
భవిష్యత్తు భయంగా కనిపిస్తుంటే
అన్నగా అండగా నిలబడి
ఆ బిడ్డ నవ్వులో ఆశలు నింపే హృదయం
ఆడబిడ్డ అడుగులో ఆందోళన ఉంటే
తోబుట్టువై తలపై చేయిపెట్టి
"నీ కన్నీరు నేనున్నంతవరకు రాదు"
అని భరోసా ఇచ్చే ఆత్మీయత
ఎవరికి ఏ కష్టం వచ్చినా
ఒక్క ఫోన్ చాలు
అర్ధరాత్రైనా.. వానైనా... కన్నీళ్లైనా
"నేను వస్తున్నా.. " అని పరుగెత్తుకొచ్చే ప్రాణం
సేవ అంటే ప్రసంగాల్లో కాదు
మనిషి కన్నీరు తుడిచే క్షణంలో ఉంటుందని
తన జీవితంతో నిరూపిస్తున్న పేరు
సమ్మి గౌడ్ ఫౌండేషన్
ఎన్నో కుటుంబాల ఆశగా
ఎన్నో కన్నీళ్లకు ఆఖరి ఓదార్పుగా
పేదల గుండెల్లో దేవుడై నిలిచిన
ఒకే ఒక మనిషి సమ్మన్న
మహబూబాబాద్ చుట్టుపక్క గ్రామాల్లో
సాయం కోసం ఎదురు చూసే ప్రతి హృదయానికి
ధైర్యం చెబుతున్న జీవంతమైన నమ్మకం
సమ్మి గౌడ్ ఫౌండేషన్

– రచన: తాదూరి సంపత్, సీనియర్ జర్నలిస్ట్

# ఆడుతూ పాడుతూ "ఊడ్చేస్తుంటే"... చీపురు పట్టిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** ఆడుతూ పాడుతూ "ఊడ్చేస్తుంటే" అలుపు సొలుపు ఏమున్నది అంటున్నారు.. చీపురులు పట్టి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు రోడ్లన్నీ శుభ్రంగా ఊడ్చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపల్ పాలకవర్గం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు పెంటయ్య,, మురళీమోహన్, దిలీప్, చందు లాల్, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# "4 రోజుల్లో 1 కోటి ఫాలోవర్స్.. యువత గళంగా మారిన కాక్రోచు జనతా పార్టీ"

- "మీమ్స్ వెనుక యువత ఆవేదన దాగి ఉంది"
- "నిరుద్యోగం, పేపర్ లీకేజీలే డిజిటల్ ఉద్యమానికి కారణం"
- "సోషల్ మీడియా మార్పుకు వేదిక కావాలి" వరిపల్లి అనిల్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 22:** దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న "కాక్రొచు జనతా పార్టీ"పై రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ స్పందించారు. యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, వరుస పేపర్ లీకేజీలు, రాజకీయ వ్యవస్థపై పెరుగుతున్న అసంతృప్తే ఈ డిజిటల్ ఉద్యమానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. "మీమ్స్ రూపంలో కనిపిస్తున్న ఈ ఉద్యమం వెనుక యువత ఆవేదన, ఆక్రోశం దాగి ఉంది. ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న యువత ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తమ భావాలను వ్యక్తపరుస్తోంది" అని అన్నారు. కేవలం నాలుగు రోజుల్లోనే 1 కోటి ఫాలోవర్స్ సాధించడం దేశ చరిత్రలోనే అరుదైన సంచలనమని పేర్కొంటూ, ఇది యువతలో మార్పు కోసం పెరుగుతున్న ఆవేశానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల సమస్యలను వినకుండా రాజకీయాలు కొనసాగితే ఇలాంటి డిజిటల్ ఉద్యమాలు మరింత బలపడతాయని హెచ్చరించారు. ప్రభుత్వాలు యువత సమస్యల పరిష్కారంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేసిన ఆయన, సోషల్ మీడియాను కేవలం వినోదానికే కాకుండా సమాజ మార్పు కోసం సానుకూల వేదికగా ఉపయోగించాలని యువతకు పిలుపునిచ్చారు.

# ఎలికట్ట గ్రామంలో టి.బి. (క్షయవ్యాధి) ఉచిత ఛాతీ ఎక్స్‌రే క్యాంపు విజయవంతం

## డాక్టర్ ప్రవీణ ఎమ్.ఎల్. హెచ్. పి.,జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 22:** రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి గారి ఆదేశానుసారం, జిల్లా టి.బి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పాపారావు గారి సూచనల మేరకు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు పరిధిలోని సబ్ సెంటర్ ఎలికట్ట గ్రామంలో, ఈరోజు ఉదయం టి.బి (క్షయవ్యాధి) ఉచిత చాతి ఎక్రేస్ క్యాంపు నిర్వహించడం జరిగింది అని ఎమ్.ఎల్.హెచ్.పి. వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ చెప్పారు. ఈ టి.బి. క్యాంపు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ టి.బి. అంటే క్షయవ్యాధి అని , ఇది ఒక అంటువ్యాధి అని , ఈ వ్యాధి మైకో శ్రీ బ్యాక్టీరియం ట్యూబర్ క్లోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. సాధారణంగా ఇది ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది అని, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని చెప్పారు. టి.బి. వ్యాధి ఎలా వ్యాపిస్తుంది అంటే, టి.బి. ఉన్న వ్యక్తి , దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడుగాలిలోకి వచ్చే సూక్ష్మ క్రిముల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది అని జె.శ్రీనివాసులు చెప్పారు టి.బి. లక్షణాలు ఏంటి అనగారెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం రాత్రిపూట రావడం , చెమటలు పట్టటం, బరువు



తగ్గడం, ఆకలి తగ్గడం, అలసటరావడం, కఫంలో రక్తం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు చెప్పారు. టి.బి. నివారణ టి బి వ్యాధి గ్రస్తులు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు, నోటి కి దస్తిగుడ్డ కాని, లేదా రుమాల కాని, అడ్డు పెట్టు కొని దగ్గ లని జె.శ్రీనివాసులు చెప్పారు. టి.బి వ్యాధి గ్రస్తులు పరిశుభ్రత పాటించాలి అని, మంచి పోషకాహారం తీసుకోవాలి అని, గదుల్లో గాలి, వెలుతురు ఉండాలి అని, ప్రజలు టి.బి. రోగులకు సమీపంగా ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి అని,టి.బి. కి సరి అయిన చికిత్స తీసుకుంటే, టి.బి. పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని , ఈ వ్యాధి కి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స మరియు మందులు అందిస్తారు అని హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ చెప్పిన విధంగా 6 నెలలు లేదా అంతకంటే ఎక్కువకాలం టి.బి మందులు క్రమంగా తప్పక వాడాలి అని జె. శ్రీనివాసులు చెప్పారు. చివరగా ముఖ్య సందేశం"టి.బి.కి భయపడొద్దు సరైన చికిత్సతో పూర్తిగా నయం చేసుకోవచ్చు. టి. బి. క్యాంపు కు వచ్చిన వారందరికీ హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో మొత్తం 41 మంది ఎక్రేస్ పరీక్షలు చేయించుకున్నారు అని జె.శ్రీనివాసులు చెప్పారు. గ్రామ సర్పంచ్ నవకిరణనీ మాట్లాడుతూ మన గ్రామంలో ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరము, చాతి నొప్పి ఉన్న వారందరూ కూడా ఈరోజు ఉచిత ఎక్రేస్ క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. వైద్యులు మన గ్రామం కొచ్చి పరీక్షలు నిర్వహించడం ఎంతో సంతోషకరము అని, అందువలన ఇట్టి సదవకాశాన్ని మన గ్రామస్తులు అందరూ కూడా ఉపయోగించుకోవా లని తెలియజేశారు. ఎమ్.ఎల్. హెచ్.పి పాటు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, జిల్లా నుండి వచ్చిన రేడియో గ్రాఫర్ జహిందర్, టి.బి సూపర్వైజర్ రవికుమార్, ఎలికట్ట గ్రామ సర్పంచ్ శ్రీమతి నవకిరణ్ణి , విలేజ్ సెక్రటరీ తేజస్విని, ఏ.ఎన్.ఎమ్ లు సుమతమ్మ , సుజాత, పుష్పలత, ఆశాలు హైమావతి, లలిత, సుమలత, యాదమ్మ, సక్కుబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం

- రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా ఏళ్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్ ఏకగ్రీవ ఎన్నిక
- జర్నలిస్టుల సంక్షేమం కోసం విస్తృత కార్యాచరణ చేపడతామని నూతన కమిటీ స్పష్టీకరణ



**తొలి అక్షరం/ఉప్పల్, మే 22:** తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఈనెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని పద్మిని హోటల్‌లో నిర్వహించారు. సమావేశంలో సంఘం తదుపరి కార్యాచరణపై చర్చించి రాష్ట్ర ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి వర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఏళ్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్, కోశాధికారిగా నెమ్మది వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరుణ్‌ను తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు కట్కూరి మల్లేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పదవులు పొందిన సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కమిటీ పరిధిని విస్తరించి, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతమైన కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్, వ్యవస్థాపక నాయకులు ఆర్. మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు గంగన్న, ఉపాధ్యక్షులు బాబు, మహేందర్, పురుషోత్తం, వెంకటస్వామి, మహేష్, సాయిలు, సెక్రటరీ నాగేష్ తదితర కమిటీ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో సెంట్రింగ్ కార్మికుల ఆందోళన

- కార్మికులకు ఆర్థిక సహాయం,

**ఈఎస్ఐ కార్డులు, పెన్షన్ కల్పించాలని డిమాండ్**

**తొలి అక్షరం/ఉప్పల్, మే 22:** సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్లాపూర్ జోన్ ఆధ్వర్యంలో ఎల్ఫాంట్ చౌరస్తా వద్ద సెంట్రింగ్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన 12 డిమాండ్లతో గోడపత్రికను విడుదల చేశారు. సెంట్రింగ్ పనులు చేసే ప్రతి కార్మికుడికి రూ.51 వేల ఆర్థిక సహాయం అందించాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 55 ఏళ్లు పైబడిన కార్మికులకు నెలకు రూ.3 వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పి. వీరప్ప, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం. శేఖర్ రెడ్డి, ఖజాంచి పి. గంగాధర్, సీసీఎం పుట్ట కంక చంద్రం, సంయుక్త కార్యదర్శులు పి. రామ్ రెడ్డి, ఈ. గణేష్ రెడ్డి, ఎ. నాగార్జున పాల్గొన్నారు. సలహాదారులు భీమ్‌రావు, పి. మోహన్ రెడ్డి, జగన్, గోవర్ధన్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



# యూసీఎఫ్ నిధులు మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు: వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్ మరియు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కరీంనగర్

**తొలి అక్షరం/కరీంనగర్ మే 22:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అర్బన్ ఛాలెంజ్ ఫండ్స్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అర్బన్ డీసీసీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మరియు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ముగిసినప్పటికీ కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 70 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వ వాటా పోను, రాష్ట్ర ప్రభుత్వ వాటా మరియు హడ్కో రుణం కలిపి మొత్తం 630 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి సిద్ధపడడం హర్షణీయమని అన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.